ప్రకాశం జిల్లా తేది:05.09.2022

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ప్రజలకు మరింత చేరువ చేస్తున్న ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపియస్ గారు**

**దర్శిలో ప్రత్యేక పోలీస్ స్పందన కార్యక్రమం నిర్వహించిన జిల్లా ఎస్పీ గారు**

**ప్రత్యేక పోలీస్ స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్న దర్శి పట్టణం మరియు పరిసర ప్రాంత ప్రజలు.**

**దర్శిలో నిర్వహించిన ప్రత్యేక స్పందన కార్యక్రమంకు 86 ఫిర్యాదులు**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో జిల్లా ఎస్పీ గారు ఈ రోజు దర్శిలోని పిజియన్ కాంప్లెక్స్ నందు గల కల్యాణ మండపంలో ప్రత్యేక పోలీసు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శి మరియు ఇతర ప్రాంతాల నుండి వివిధ సమస్యలతో వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను ఎస్పీ గారు స్వయంగా స్వీకరించారు. పిర్యాదుదారులతో ముఖాముఖీ మాట్లాడి వారి యొక్క సమస్యల పూర్వాపరాలను సమగ్రంగా అడిగి తెలుసుకొని, వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు.

ఎస్పీ గారు ఆయా ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి స్పందన కార్యక్రమంలో వచ్చే ప్రతి అర్జీ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి చట్టప్రకారం విచారణ జరిపి పిర్యాదుదారులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని, స్పందన ఫిర్యాదుల పట్ల నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కావున ఆ పిర్యాదులపై తీసుకున్న చర్యలపై కూడా నివేదిక ఇవ్వవలసిందిగా పోలీసు అధికారులను ఎస్పీ గారు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు పోలీసు వ్యవస్థను ప్రజలకు మమేకం చేయడంలో భాగంగా ఈ ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, దర్శి పట్టణం మరియు పరిసర ప్రాంతాల ప్రజలు ముఖ్యంగా మహిళలు, వృద్ధులు వారి సమస్యల పరిష్కారం కోసం దూర ప్రాంతాల నుండి వ్యయప్రయాసలు పడి ఒంగోలులోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి రాకుండా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. ప్రతి సోమవారం ఆల్టర్నేట్ గా మార్కాపురం,గిద్దలూరు మరియు కనిగిరిలో కూడా ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహిస్తామని, అదే విధంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో కూడా యథావిధిగా స్పందన కార్యక్రమం జరుగుతుందని అన్నారు. స్పందన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిచ్చి పూర్తి స్థాయి విచారణ జరిపి సత్వర న్యాయం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఈ ప్రత్యేక 'స్పందన' కార్యక్రమంలో ఎక్కువగా కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేదింపులు, భూ & ఆస్థి వివాదాలు మరియు ఇతర సమస్యలపై పిర్యాదులు అందాయి.

ఈ స్పందన ఫిర్యాదుల్లో కొన్ని...

ట్రాక్టర్ ట్రక్కులు మరియు వ్యవసాయ పనిముట్లు చేస్తానని చెప్పి కొండేపి గ్రామానికి చెందిన ప్రసంగు మహేష్ అనే వ్యక్తి తన వద్ద నుండి రూ. 4,72,000 తీసుకొని వాటిని తయారుచేసి ఇవ్వకుండా డబ్బులు అడుగుతుంటే బూతులు తిడుతూ, కొట్టటానికి వస్తూ బెదిరిస్తున్నట్లు కొండేపి గ్రామానికి చెందిన గోనెల మాలాద్రి అనే వ్యక్తి ఫిర్యాదు.

అవసరాల నిమిత్తం పొలం అమ్మి డబ్బులు ఇస్తానని చెప్పి తాళ్లూరుకు చెందిన దోసకాయల చెన్నయ్య అనే వ్యక్తి తన తండ్రి పెద్దిరెడ్డి వద్ద నుండి రూ. 3,26,000/- విడతలవారీగా తీసుకొని పొలం అమ్ముకుండా మరియు డబ్బులు తిరిగి ఇవ్వకుండా తన నాన్నగారిని ఇబ్బంది పెడుతున్నట్లు తాళ్లూరుకు చెందిన మారం వెంకటేశ్వర్ల రెడ్డి ఫిర్యాదు.

దర్శి గ్రామానికి చెందిన విజయలక్ష్మి అనే ఆమె నెల్లూరు జిల్లా, గొల్లపల్లి గ్రామంకు చెందిన రవికుమార్ అనే వ్యక్తిని 2019లో వివాహం చేసుకున్నట్లు తదుపరి అతను మరియు అతని కుటుంబ సభ్యులు అదనపు కట్నం తీసుకొని రమ్మని తనను మానసికంగా, శరీరకంగా ఇబ్బంది పెడుతున్నారని మరియు అతను గతంలో పెళ్లిళ్లు చేసుకొని వారిని వదిలివేసినట్లు, తనకు న్యాయం చేయమని ఫిర్యాదు.

అదే విధంగా ఈ రోజు ఒంగోలు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ గారి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు గారు నిర్వహించిన స్పందన కార్యక్రమంకు 44 ఫిర్యాదులు వచ్చినవి.

ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(క్రైమ్) శ్రీధర్ రావు, దర్శి డిఎస్పీ నారాయణ స్వామి రెడ్డి, డీటీసి డిఎస్పీ రామకృష్ణ, DSB DSP బి.మరియాదాసు గారు, ICCR ఇన్స్పెక్టర్ కె.రాఘవేంద్ర గారు, దర్శి సిఐ రామకోటయ్య, దర్శి సర్కిల్ ఎస్సైలు, స్పందన ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.








POLICE


PRAKASAM
POLICE


PRAKASAM
POLICE


PRAKASAM
POLICE